క్రీడాసామగ్రి పంపిణీ

క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్న భూక్యా రాధ

టేకులపల్లి, అక్టోబర్ 4: మండలంలోని పంచాయతీలకు క్రీడాసామగ్రిని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ భూక్యా రాధ పంపిణీ చేశారు. ఎంపీడీవో కె.వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కొండపల్లి కృష్ణవేణి, ఎంపీవో గణేష్ గాంధీ, ఏవో అన్నపూర్ణ, సర్పంచులు ఈసం నీలమయ్య, జోగ రేణుక, ఎంపీటీసీ సభ్యులు భూక్యా బాలకృష్ణ, ఊకే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న బిర్రం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 4: మండలంలోని తిరుమలకుంట గ్రామంలో కొండరెడ్లకు నామా ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లను టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడు బిర్రం వెంకటేశ్వరరావు బుధవారం పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు జుజ్జూరి వెంకన్నబాబు, జూజ్జురి రాంబాబు, బొల్లుకొండ చెన్నారావు, పానుగంటి లక్ష్మణరావు, జుజ్జురి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో దీర్ఘకాలిక ఆదాయం

ఆయిల్‌పాం తోటను సందర్శించిన జగిత్యాల జిల్లా రైతులు

అశ్వారావుపేట, అక్టోబర్ 4: ఆయిల్‌పాం సాగుతో రైతులు దీర్ఘకాలిక నికర ఆదాయం పొందవచ్చని ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ చెప్పారు. అంతర పంటలతో అదనపు ఆదాయం కూడా పొందవచ్చని అన్నారు. జగిత్యాల జిల్లా ఉద్యాన-పట్టు పరిశ్రమ శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ప్రతినిధులు, రైతులు కలిసి బుధవారం అశ్వారావుపేట మండలంలోని ఆయిల్‌పాం తోటలను సందర్శించారు. తోట నిర్వహణ, ఆదాయం, దిగుబడి, ప్రభుత్వ రాయితీలు తదితర వివరాలను వారికి బాలకృష్ణ వివరించారు. ఫ్యాక్టరీలో గెలల క్రషింగ్, ఆయిల్ రికవరీ, ఆయిల్ నిల్వ, మొక్కల తయారీపై అవగాహన కల్పించారు. జగిత్యాల జిల్లా హెచ్ ఈవో భవనేశ్వర్, ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్, నర్సరీ ఇన్‌చార్జ్ మహేష్, దాసరి చందు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇల్లెందు, అక్టోబర్ 4: సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులను చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక బుధవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు హనుమ, లష్కర్, భూక్యా నందూ నాయక్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

ఇల్లెందు, అక్టోబర్ 4: ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ బానోత్ హరిసింగ్ నాయక్ అన్నారు. స్థానిక 16వ వార్డులో బుధవారం మైనార్టీ సెల్ సమావేశంలో మాట్లాడారు. జాఫర్, సలీం, మహమూద్, ఖాజా, ఇస్మాయిల్, ఖలీల్‌తో నూతన కమిటీని సమావేశం ఎన్నుకుంది. సమావేశంలో కౌన్సిలర్లు జేకే శ్రీను, కొక్కు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, లాల్‌సింగ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లోనూ 'గులాబీ'దే గెలుపు

అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

చంద్రుగొండ, అక్టోబర్ 4: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి- సంక్షేమమే లక్ష్యంగా యావన్మంది ప్రజల ఆదరాభిమానాలు అందుకుంటున్న గులాబీ పార్టీ.. వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తుందని, చరిత్ర సృష్టిస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం చంద్రుగొండ రైతు వేదికలో మహిళలకు బతుకమ్మ చీరెలు, యువతకు క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. చంద్రుగొండలో రూ.3.12 కోట్ల అంచనా వ్యయంతో డ్రైనేజీకి, బాలియా తండాలో రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో బ్రిడ్జికి, కరిసలబోడులో రూ.1.20కోట్ల అంచనా వ్యయంతో బ్రిడ్జికి, రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో మంగయ్యబంజర-గానుగపాడు బీటీ రోడ్డుకు, రూ.2.50 కోట్ల అంచనా వ్యయంతో అన్నారం తండా బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్ నగర్ గ్రామంలో కొందరికి గులాబీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిప్పనపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ.. దేశంలో ఇతర ఏ రాష్ట్రాల్లోనూ లేనటువంటి సంక్షేమ పథకాలు ఇక్కడ అమలవుతున్నాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయమని అన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సంజీవరావు, రేవతి, నిర్మలాజ్యోతి, సాజియా సుల్తానా, దారా వెంకటేశ్వరరావు, ఉప్పతల ఏడుకొండలు, నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్‌రావు, భూపతి రమేష్, గాదె లింగయ్య, లంకా విజయలక్ష్మి, సయ్యద్ రసూల్, భూక్య రాజీ, బానోత్ కుమారి, కొణకండ్ల వెంకటరెడ్డి, గుగులోత్ మీనా, సూర వెంకటేశ్వరరావు, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, భూపతి శ్రీనివాసరావు, బానోత్ బీలు, ఉన్నం నాగరాజు, వంకాయలపాటి బాబురావు, మద్దిరాల చిన్నపిచ్చయ్య, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, బానోత్ రన్య, చీదెళ్ల పవన్‌కుమార్, సత్తి నాగేశ్వరరావు,కల్లేం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

చంద్రుగొండ, అక్టోబర్ 4: మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

సున్నం కుమారికి నివాళి

దమ్మపేట, అక్టోబర్ 4: మండలంలోని జగ్గారం ఎంపీటీసీ సభ్యురాలు సున్నం కుమారి పాముకాటుతో మృతి చెందింది. ఆమె ఇంటి వద్ద మృతదేహాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు బుధవారం సందర్శించారు. పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పైడి వెంకటేశ్వరరావు, సోయం ప్రసాద్, కోయల అచ్యుతరావు, దారా యుగంధర్, సుధాకర్, కోర్స సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే మెచ్చాకు వినతి

దమ్మపేట రూరల్, అక్టోబర్ 4: మధ్యాహ్న భోజన వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావుకు తాటిసుబ్బనగూడెంలో ఆయన నివాసం వద్ద వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ జిల్లా నాయకులు పిట్టల అర్జున్, వెంకటనర్సమ్మ, యామిని తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన పామాయిల్ గెలల ధర

అశ్వారావుపేట, అక్టోబర్ 4: పామాయిల్ గెలల ధర సెప్టెంబర్ నెలకు స్వల్పంగా తగ్గింది. ఆగస్టులో టన్ను గెలల ధర రూ.13,026 ఉంది. ఇది సెప్టెంబర్ నెలకు రూ.795 తగ్గి రూ.12,231కు చేరింది. తగ్గిన గెలల ధర సెప్టెంబర్‌కు వర్తిస్తుందని ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఆకుల బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పక్వానికి వచ్చిన గెలలను మాత్రమే ఫ్యాక్టరీకి తరలించాలని కోరారు. నాసి రకం గెలలతో రికవరీ శాతం తగ్గుతుందని, దాని ప్రభావం గెలల ధరపై ఉంటుందని వివరించారు. గెలల సేకరణలో ఆయిల్‌ఫెడ్ క్షేత్ర స్థాయి సిబ్బంది సలహాలు పాటించాలని సూచించారు.

తపాల ఉద్యోగుల సమ్మె

ఇల్లెందు రూరల్/అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 4: తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండుతో గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం ఒక్క రోజు సమ్మె చేశారు. ఇల్లెందులో నాయకులు అనుగోజు సుభాష్ ఖాజా మెహినుద్దీన్, సర్వేష్, పర్వేస్, దీపక్, హరీష్, రాజేష్ తదితరులు, అశ్వారావుపేటలో నాయకులు టి.దుర్గారావు, దాసుబాబు, కాకా శ్రీను, జ్యోతి, ఫైజుద్దీన్, రామకృష్ణ, నవీన్, విఘ్నేష్, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

అశ్వారావుపేట, అక్టోబర్ 4: ఓటు హక్కు వినియోగంపై మండలంలోని నారంవారిగూడెంలో ఎంపీడీవో జి.శ్రీనివాసరావు బుధవారం అవగాహన కల్పించారు. ఈవీఎంతో ఓటు ఎలా వేయాలో వివరించారు.

క్రీడాప్రాంగణాలు, కిట్స్‌తో యువతలో జోష్

ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 4: తెలంగాణలోని యువ క్రీడాకారులను సీఎం కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని, క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతోపాటు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీతో వారిలో జోష్ నింపుతున్నారని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం యువతకు రూ.24 లక్షల విలువైన 51 స్పోర్ట్స్ కిట్స్‌ను, మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలకు, క్రీడాకారులకు ఉమ్మడి రాష్ట్రంలో ప్రాధాన్యం దక్కలేదన్నారు. మన రాష్ట్రంలో ఆణిముత్యాల్లాంటి ఎంతోమంది క్రీడాకారులు ఉన్నారన్న విషయాన్ని సీఎం కేసీఆర్ గమనించారని, వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని, క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఇల్లెందు నియోజకవర్గం క్రీడాకారులకు నిలయమని అన్నారు. ఇల్లెందులో మొట్టమొదటిసారిగా రాష్ట్ర స్థాయి ప్రో కబడ్డీ పోటీలు జరిగిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కోట రవికుమార్, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, ఎంపీడీవో బాలరాజు, ఎంపీవో చిరంజీవి, జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్, కో ఆప్షన్ సభ్యుడు ఘాజీ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లెందు, అక్టోబర్ 4: ఈ నెల 6,7,8 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే ఫొటోగ్రఫీ ఎక్స్‌పో పోస్టర్‌ను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ బుధవారం ఇల్లెందులోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఫొటోగ్రాఫర్లు నవ్య, పరిమళ, మీనావతి, రేఖ, రేణుక, మారుతి, అనిల్, నగేష్, సుఖాంత్, మాధవ్, సుదర్శన్, బాలరాజ్, జగదీష్, శ్రీను, విశాల్, రాఘవ, సూరజ్, రామ్‌గోపాల్, రాజు, బన్సీ, మదన్, సుమన్ పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ఆర్‌జేసీ ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న రామకృష్ణారావు

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 4: స్థానిక బాలాజీ వేంకటేశ్వర స్వామి, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్(ఆర్‌జేసీ) ఎం.రామకృష్ణారావు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను పురోహితులు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాదాయ శాఖ అధికారులు సులోచన, బెల్‌సింగ్, సమత, వెంకటేశ్వర్లు, రమణ పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

చంద్రుగొండ, అక్టోబర్ 4: వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని ఫారెస్ట్ రేంజర్ సిహెచ్.ఎల్లయ్య అన్నారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఎర్రబోడు గ్రామస్తులకు అటవీ సంరక్షణపై అవగాహన కల్పించారు. అడవులతోపాటు వాటిలో ఉండే వన్యప్రాణులను కాపాడాలన్నారు. వన్యప్రాణుల వేట నిషిద్ధమని, చట్టరీత్యా నేరమని చెప్పారు.

లక్ష్మీగణపతికి భక్తుల పూజలు

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 4: స్థానిక లక్ష్మీగణపతి ఆలయంలో బుధవారం భక్తులు పూజలు నిర్వహించారు. హోమాన్ని వేద పండితులు భరద్వాజ నిర్వహించారు.